క్లుప్తంగా

పొట్టిశ్రీరాములు త్యాగం మరువలేనిది



పొట్టిశ్రీరాములు విగ్రహాన్ని శుభ్రం చేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

పీసీపల్లి: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమర జీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని ఎన్‌సీసీ అధికారి జీవీ మాల్యాద్రి అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు మండల పరిధిలోని పడమటి పల్లిలో పొట్టిశ్రీరాములు విగ్రహాన్ని శుభ్రం చేసి నివాళులర్పించారు. అనంతరం పొట్టిశ్రీరాములు కుటుంబీకులు నివసించిన గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారి జీవీ మాల్యాద్రి మాట్లాడుతూ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పొట్టిశ్రీరాములను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోండి

కనిగిరి రూరల్: వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. ఒంగోలులో జరిగిన జడ్పీ సమావేశంలో పలు సమస్యలపై శనివారం ఆయన మాట్లాడినట్లు తెలిపారు. కనిగిరి మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్, నీటి సమస్యలు ఉన్నాయని వాటిని ఆయా శాఖల అధికారులు తక్షణం స్పందించి పరిష్కరించాలని కోరినట్లు కస్తూరిరెడ్డి చెప్పారు.

నూరుశాతం పన్నులు వసూలు చేయాలి



మాట్లాడుతున్న కమిషనర్ మనోహర్

కందుకూరు అర్బన్: మున్సిపాలిటీలో నెలాఖరు నాటికి నూరుశాతం పన్నులు వసూలు చేయాలని కమిషనర్ ఎస్ మనోహర్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో పన్ను బకాయిదారులు వెంటనే ఇంటి, నీటి, కుళాయి పన్నులు చెల్లించాలని కోరారు. లేకుంటే నీటి కుళాయి కనెక్షన్ తొలగించి డీఫాల్టర్‌గా ప్రకటిస్తామని హెచ్చరించారు. బకాయిదారులు వెంటనే పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

మాలకొండ ఆదాయం రూ.8,82,328 లక్షలు

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి శనివారం ఆదాయం రూ.8,82,328 లక్షలు వచ్చినట్లు ఈఓ కేబీశ్రీనివాసరావు తెలిపారు. ప్రత్యేక దర్శనం ద్వారా రూ.155,300, లడ్డు ప్రసాదాల ద్వారా రూ.194,380, అన్నదానానికి విరాళాల రూపంలో రూ.3,65293, అష్టోత్తరం రూ.7 వేలు, కుంకుమార్చన ద్వారా రూ.19,520, వివాహాలు రూ.4 వేలు, తలనీలాలు రూ.33,575 వచ్చినట్లు పేర్కొన్నారు.

30 ల్యాప్‌టాప్‌ల బహూకరణ



చాకిచర్ల పాఠశాలకు బహూకరించిన ల్యాప్‌టాప్‌లు

ఉలవపాడు: మండల పరిధిలోని చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు బెంగళూరుకు చెందిన బ్రిలియో సాఫ్ట్‌వేర్ సంస్థ 30 ల్యాప్‌టాప్‌లను ఉచితంగా శనివారం ఉచితంగా అందించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి కంప్యూటర్ విద్యపై అవగాహన కలిగి ఉండి సాంకేతిక నైపుణ్యం పెంపొందించడానికి వీటిని అందించారు. బ్రిలియో సంస్థ గ్లోబల్ హెడ్ అభిషేక్‌రంజన్, విజయనాగేంద్రరెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్‌లు వీటిని అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శివరామకృష్ణ, సుబ్బారెడ్డి, పాఠశాల చైర్మన్ రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ

గుడ్లూరు: మండలంలోని కొత్తపేటలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి శనివారం తనిఖీ చేశారు. పని ప్రదేశంలో కూలీలకు చెందిన మస్టర్లను, కొలతలను ఎంపీడీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం వచ్చినందున కూలీలు తెల్లవారు జామున 6 గంటల నుంచి 10 గంటల వరకు పనులు చేస్తే ఎండ నుంచి తప్పించుకోవచ్చన్నారు. ప్రతి కూలి ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తే రూ.257 కూలి పడుతుందన్నారు. మస్టర్లలో అవకతవకలకు అవకాశం లేకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. పనులు ప్రారంభించిన నాటి నుంచి కూలీలు ఇంటికి వెళ్లే వరకు పని ప్రదేశంలో ఉండాలన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

కందుకూరు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలపరిచిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక వెంగమాంబ ఫంక్షన్ హాలులో ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలతో శనివారం రాత్రి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు చంద్రశేఖర్‌రెడ్డిని, శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బలపరిచిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ్య శాసన మండలి అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి

గృహసారథుల వ్యవస్థతో ప్రజలకు మెరుగైన సేవలు

టంగుటూరు: ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే వైఎస్సార్ సీపీ గృహసారథులను నియమించినట్లు ఆ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. టంగుటూరు వాణీనగర్ గృహసారథి పాదర్తి సుమన్ నివాసంలో శనివారం కాఫీ విత్ గృహసారథి కార్యక్రమంలో అశోక్‌బాబు పాల్గొన్నారు. పార్టీ నాయకులను పరిచయం చేయడంతోపాటు కుటుంబ స్థితిగతులను తెలుసుకున్నారు. క్లస్టర్ పరిధిలోని 50 గృహాలకు ఏ విధంగా సేవ చేయాలో వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను వరికూటి దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బీనీడి ఉదయకుమార్, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకష్ణ, వైఎస్సార్ టీఎఫ్ నాయకుడు సూదనగుంట వెంకటస్వామి, శివాలయం ట్రస్టు చైర్మన్ గొల్లపూడి సునీత, దేవూరి రవణయ్య, కొండపి ఏఎంసీ డైరెక్టర్లు టంగుటూరి రామకృష్ణ, ఎంపీటీసీ ప్రభుదాసు, బొడ్డు రవీంద్ర, 2వ సచివాలయ కన్వీనర్ కసుకుర్తి శ్రీనివాసరావు, తన్నీరు చిన వీరనారాయణ, శ్రీనివాసు, పసుపులేటి రమేష్, ఆర్యవైశ్య నాయకులు పేరూరి కమలాకర్, జలదంకి సురేష్, జలదంకి కిషోర్, వలంటీర్లు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

వల్లూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

టంగుటూరు: ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యాతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తున్నట్లు వ్యవసాయాధికారిణి స్వర్ణలత పేర్కొన్నారు. వల్లూరులోని రైతు భరోసా కేంద్రంలో కొణిజేడు సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలును శనివారం ఆమె ప్రారంభించారు. కొణిజేడు, మర్లపాడు, వల్లూరు గ్రామాల రైతులకు ధాన్యం నాణ్యతపై ఏఓ అవగాహన కల్పించారు. ఏఓ మాట్లాడుతూ.. టంగుటూరు మండలంలో ఆర్ఎన్ఆర్ 15048, బీపీటీ 2270, నెల్లూరు 33892 వరి వంగడాలు సాగు చేశారని, ఈ మేరకు ఈ–క్రాప్, ఈ కేవైసీ చేయించుకున్న రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి 75 కేజీలకు మద్దతు ధర రూ.1530 చెల్లిస్తారని చెప్పారు. ధాన్యంలో తేమ శాతం 17, వ్యర్థ పదార్థాలు ఒక శాతం, రంగు మారిన ధాన్యం 5 శాతం, పరిపక్వం కాని గింజలు 3 శాతం, కెల్లీలు 6 శాతం ఉన్నవి కొనుగోలుకు అనుమతించినట్లు స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బు జమ అవుతుందన్నారు. అలాగే శనగలు జేజీ–11, కాక్‌– 2 రకాలకు క్వింటాలు మద్దతు ధర రూ.5,335 ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొణిజేడు వ్యవసాయ సొసైటీ సీఈఓ భానుప్రకాష్, వల్లూరు గ్రామ వ్యవసాయ సహాయకురాలు వనజ, రైతులు పాల్గొన్నారు.



వల్లూరు ఆర్బీకేలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

స్విమ్మింగ్‌పూల్ పునః ప్రారంభం

కందుకూరు అర్బన్: పట్టణంలోని ఉప్పుచెరువులో మున్సిపాలిటీ స్విమ్మింగ్‌పూల్‌ను శనివారం పునః ప్రారంభించినట్లు కమిషనర్ ఎస్. మనోహర్ తెలిపారు. ఈ వేసవిలో పట్టణ ప్రజలు మానసిక ఉల్లాసం, వ్యాయామం కోసం స్విమ్మింగ్‌పూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మోడల్‌స్కూల్‌కు కంప్యూటర్లు వితరణ



మోడల్‌స్కూల్‌కు కంప్యూటర్లను అందజేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

లింగసముద్రం: మండలంలోని తిమ్మారెడ్డిపాలెం వద్ద ఉన్న ఏపీ మోడల్‌స్కూల్‌లో కాంట్రాక్టు ఉద్యోగులు కళాశాల ప్రయోజనాలు, విద్యార్థుల సౌకర్యం కోసం రెండు కంప్యూటర్లను ప్రిన్సిపాల్ షక్ హష్తార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దాతలు ముందుకువచ్చి పాఠశాలకు మరింత సామాగ్రిని విరాళంగా అందజేస్తే విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పించవచ్చన్నారు. కంప్యూటర్లు అందజేసిన కాంట్రాక్ట్ ఉద్యోగులు మల్లవరపు పెంచలమ్మ, పిగిలి కవిత, మాలపాటి కళ్యాణిలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు మానస

ఉలవపాడు: జాతీయస్థాయి అండర్–14 స్కూల్ గేమ్స్ కబడ్డీ పోటీలకు కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పిన్ని మానస ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు. మానస గత నెల 27 నుంచి ఒకటో తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభచాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై ంది. జాతీయ జట్టుకు ఎంపికై న మానసను, శిక్షణ ఇచ్చిన వ్యాయామ అధ్యాపకుడు శ్రీనివాసులను గ్రామస్తులు అభినందించారు.



ఎంపికైన క్రీడాకారులతో పాఠశాల సిబ్బంది

ఆల్ఫాలో అలరించిన సైన్స్ ప్రదర్శన

కనిగిరి రూరల్: విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ఆల్ఫా విద్యా సంస్థల అధినేత జి.మాలకొండారెడ్డి అన్నారు. పట్టణంలోని ఆల్ఫా స్కూల్‌లో శనివారం సెన్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల సైన్స్ ప్రదర్శనలు ఆహుతులను ఆకర్షించాయి. నూతన శాస్త్రీయ పరిజ్ఞానంలో, సృజనాత్మకతను పెంపొందించే పలు అంశాలతో కూడిన ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఉత్తమ సైన్స్ ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు విద్యా సంస్థల అధినేత జి.మాలకొండారెడ్డి చేతుల మీదుగా అందచేశారు.



విద్యార్థులు ప్రదర్శనలు

దశల వారీగా వార్డుల్లో అభివృద్ధి పనులు

కనిగిరి రూరల్: పట్టణంలోని అన్ని వార్డుల్లో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. 13వ వార్డులోని మదీనా హోటల్ వీధి, కొండ కింద వీధుల్లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు రోడ్లు, మురికినీటి కాలువల నిర్మాణాలు చేపట్టాలని, పారిశుధ్య చర్యలు తీసుకోవాలని, కుక్కల బెడద ఎక్కువగా ఉందని విన్నవించారు. చైర్మన్ గఫార్ మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంఘ నిధుల్లో తొలి ప్రాధాన్యతగా డ్రైనేజీ కాలువలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కుక్కల పట్టివేతకు తక్షణ చర్యలు తీసుకోవాలని శానటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులును ఆదేశించారు. రోడ్డుపై పైప్‌లైన్ లీకు సమస్యను తక్షణం పరిష్కరించాలని లైన్‌మెన్ మస్తాన్‌ను ఆదేశించారు. కౌన్సిలర్ సయ్యల్ రిజ్వానా ఖాలక్, సీనియర్ నాయకులు గుడిపాటి నాయబా, వలంటీర్ షరీఫ్, గృహ సారథులు వల్లపు శ్రీను, ఎం నాగరాజు, ఖాజామొహిద్దీన్, సయ్యద్ నాయబా, నాయకులు పాల్గొన్నారు.



వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

ఘాట్ రోడ్ పనులు వేగవంతం

మర్రిపూడి: పృథులగిరి లక్ష్మీనృసింహస్వామి తిరునాళ్ల ఈ నెల 6న ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులు అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు ఘాట్ రోడ్ విస్తరణ పనులను దాతల సహకారంతో వేగంగా చేయిస్తున్నారు. రహదారికి ఇరువైపులా ఉన్న రాళ్లు, చిల్లచెట్లు పొక్లెయిన్‌తో తొలగించి చదును చేస్తున్నారు. వాహనాలు ఆలయం వద్దకు చేరుకునేందుకు వీలుగా పనులు చేపట్టినట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ కుప్పం కొల్లారావు, ఈఓ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఈ నెల 13న సత్రాల నుంచి గర్భగుడి వరకు దాతల సహకారంతో తారు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.



ఘాట్‌రోడ్‌ను చదును చేస్తున్న పొక్లెయిన్

గుండెపోటుతో మాల్యాద్రిచౌదరి మృతి

పామూరు: పామూరుకు చెందిన సీనియర్ నాయకుడు బొల్లా మాల్యాద్రి చౌదరి(60) గుండెపోటుతో శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఆయన వైఎస్సార్ సీపీలో చాలా కాలం పాటు కీలకంగా వ్యవహరించారు. ఆయన భౌతికకాయాన్ని మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, కొండపి ఎమ్మెల్యే డోలా బాల విరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్యేలు కదిరి బాబూరావు, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైఎస్సార్ సీపీ నాయకుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వైఎ.ప్రసాదరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, కంచర్ల శ్రీకాంత్, కందుకూరు టీడీపీ ఇన్‌చార్జ్ ఇ.నాగేశ్వరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్, కదిరి పార్థసారధి, పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ సచివాలయ మండల కన్వీనర్ షేక్.ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, పువ్వాడి రామారావు, కందుల శ్రీనివాసరెడ్డి, మందిరెడ్డి రామసుబ్బారెడ్డి, ఆకుపాటి వెంకటేష్, పోలినేని శ్రీను, యాటా రాఘవేంద్ర, చప్పిడి అజయ్, ఇర్రి కోటిరెడ్డి, హుసేన్‌రావు యాదవ్, గంగరాజులు నివాళులర్పించారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించారు.



నివాళులర్పిస్తున్న నేతలు

పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలి

లింగసముద్రం: విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని ఇన్‌చార్జి ఎంఈఓ టి.రవికుమార్ అన్నారు. స్థానిక కేఆర్‌జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తొలుత సరస్వతిదేవికి పూజలు చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుని, మంచి విద్యాబుద్ధులతో ఇష్టంగా చదివి మంచి మార్కులు తెచ్చుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు కె.సూర్యప్రకాశరావు, ఏ.ఉమామహేశ్వరరావు, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ హష్తార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ రవికుమార్

విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

కందుకూరు రూరల్: విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కాకుండా చదవాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సైకాలజిస్ట్ కోదండరాం అన్నారు. కందుకూరులోని కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుడ్లూరు కేజీబీవి కళాశాలల్లో పది, ఇంటర్మీడియెట్ విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ఉండాలో శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఏపీసీ ఉషా, జీసీడీఓ మమత, ఏఎంఓ సుధీర్, ఎంఈఓ వెంకటేశ్వరనాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీల విజయం రాష్ట్రాభివృద్ధికి అవసరం



మాట్లాడుతున్న కదిరి బాబూరావు

సీఎస్‌పురం: రాష్ట్రాభివృద్ధికి వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థుల విజయం ఎంతో అవసరమని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కావలి నియోజకవర్గ పరిశీలకుడు కదిరి బాబూరావు అన్నారు. మండలంలోని శీలంవారిపల్లిలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలగకుండా ఉండాలంటే వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్సీలు గెలుపొందాల్సి ఉందన్నారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు శ్యాంప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల పేద ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అందజేశారన్నారు. స్థానిక సంస్థలు, కార్పొరేషన్, ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 70 శాతం పైగా అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

గుడ్లూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయల ఎమ్మెల్సీ ఎన్నికలల్లో భాగంగా రెండో రోజు శనివారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోసం వైఎస్సార్ సీపీ మండల నాయకులు ముమ్మరం ప్రచారం చేశారు. ఎంపీపీ పులి రమేష్ ,జెడ్పీటీసీ కోర్నిపాటి బాపిరెడ్డి, సచివాలయ జేసీఎస్ కన్వీనర్ గాజుల కిషోర్, రామాయపట్నం పోర్టు అభివృద్ధి కమిటీ చైర్మన్ నక్కల శ్రీనివాసులు, మండల అధికార ప్రతినిధి బిల్లా రమణయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ ఏసుదాసు, సర్పంచ్‌లు పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటర్ల దగ్గర వెళ్లి నమూనా బ్యాలెట్ పత్రాలు అందచేసి పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఉలవపాడు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటిశ్యామ్ ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని ఉలవపాడులో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్ల ఇంటికి వెళ్లి ఓటును అభ్యర్థించారు. ప్రచారంలో రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు రామాల శింగారెడ్డి, జెసీఎస్ కో ఆర్డినేటర్ ధనకోటి, సర్పంచ్ మానికల నాగలక్ష్మి, ఎంపీటీసీ ఫైజున్నీసా, రాధా మాధవి పాల్గొన్నారు.

లింగసముద్రం: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో పేర్నాటిశ్యామ్ ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని జెడ్పటీసీ డాక్టర్ చెన్ను నళినీపద్మ అన్నారు. మండలంలోని పెదపవనిలో పేర్నాటికి మద్దతుగా ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పి.తిరుపతిరెడ్డి, జేసీఎస్ పరిశీలకులు వి.కృష్ణారెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిలను గెలిపించాలని పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం చేశారు. చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు మాణి క్యరావు, పులి శాంతి, నాయకులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, అబ్రహం లింకన్, సుజాతారెడ్డి, రామనబోయిన శ్రీను, గోనా సదానందం, నక్కా రామకృష్ణా, పెన్నా ఏడుకొండలు, సీహెచ్ కిషోర్ అలగోజి మస్తాన్, దేవరాజ్, చెంచులు, బీటీఆర్,పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



కందుకూరులో ప్రచారం చేస్తున్న నేతలు



వరికూటితో మాట్లాడుతున్న పర్వతనేని చంద్రశేఖరరెడ్డి

కందుకూరు అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన పేర్నాటీ శ్యామ్ ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధ్యానత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నెల్లూరు జిల్లా బీసీసెల్ అధ్యక్షులు జాజుల కోటేశ్వరరావు, కందుకూరు పట్టణ జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షులు ఎస్‌కె. రఫీ పిలుపునిచ్చారు. పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు 4 బృందాలుగా ఏర్పడి మున్సిపాలిటీలోని వార్డుల్లో పర్యటించి ఓటర్లను కలసి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డికి మొదటి పాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. రావులకొల్లు బ్రహ్మానందం, మేడ మల్లికార్జున, వడ్డమూడి శేఖర్, పాడపాటి నాగేశ్వరరావు, చెంచురామానాయుడు, నిడమానూరి రమేష్, కొచ్చర్ల మాల్యాద్రి, షేక్. బాబజాన్, పడికిటి శంకర్, గళ్ల వెంకటేశ్వర్లు, రేణమాల అయ్యన్న, దమ్ము వెంకటేష్, లక్ష్మీ, రహీం, చైతన్య, పబ్బిసెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: వైఎస్సార్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గుడిపాటిపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కటికల వెంకటరత్నం, మాజీ సర్పంచ్ ముసలయ్య, తిరుపాలు, సైకం రాజశేఖరరెడ్డి, గోనా లక్ష్మయ్య, కటికల అశోక్ పాల్గొన్నారు.



కనిగిరిలో ప్రచారం చేస్తున్న నేతలు

పీసీపల్లి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచినఅభ్యర్థులను గెలిపించాలని పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి అన్నారు. మండలంలోని గుదేవారిపాలెం సచివాలయంలో సిబ్బందితో మాట్లాడారు. సచివాలయ కన్వీనర్ శీలం సుదర్శనం, వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్, యూత్ అధ్యక్షుడు మేకల మాల్యాద్రి, పరుచూరు రమేష్, రేగుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వరికూటితో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని భేటీ

టంగుటూరు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబును అదే పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరికూటితో ఎన్నికల ప్రచారం గురించి చర్చించారు. నియోజకవర్గంలోని ఉపాధ్యాయులతో ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయించి తన విజయానికి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకటస్వామి, పీడీ తులిబిల్లి అశోక్‌బాబు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకృష్ణ, వాకా బాలకృష్ణారెడ్డి, తన్నీరు చిన్న వీరనారాయణ, కొమ్ము బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

6న ఎన్నికలపై సమీక్షా సమావేశం

కనిగిరి రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికలపై నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం ఈనెల 6న సోమవారం సాయంత్రం 3 గంటలకు స్థానిక తాళ్లూరి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అధ్యక్షతన జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థులు శ్యాం ప్రసాద్‌రెడ్డి హాజరవుతారన్నారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు, చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, మండల కన్వీనర్లు, జేఏసీ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు.